క్లుప్తంగా

విప్లవవీరుడు భగత్‌సింగ్



నివాళి అర్పిస్తున్న నాయకులు

జగిత్యాల: యువత గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి బ్రిటిష్ వారికి వణుకు పుట్టించిన విప్లవవీరుడు భగత్‌సింగ్ అని భారత సురక్ష సమితి నాయకులు అన్నారు. గురువారం భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని స్థానిక తహసీల్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అతిచిన్న వయస్సులోనే ప్రాణాలను తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ అన్నారు. ప్రతి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భారత సురక్ష సమితి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు రాజు, కాశీనాథం, పోచమల్లు, గంగాధర్, సుధాకర్, మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

సంచార పుస్తకాలయం ప్రారంభం



పుస్తకాలయం ప్రారంభిస్తున్న అనిల్

కోరుట్ల: పట్టణంలోని పాత మున్సిపల్ భవనం వద్ద నవచేతన సంచార పుస్తకాలయం ప్రదర్శనను బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్ గురువారం ప్రారంభించారు. వ్యక్తిత్వ వికాసం, జ్ఞాన సముపార్జనకు పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. అన్నిరకాల పుస్తకాలతో ప్రజలకు విజ్ఞానం అందించేందుకు కృషి చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు సలీం ఫారుఖీ, సాజిద్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జూట్ బ్యాగులు పంపిణీ



జూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న సీఐ

కొండగట్టు: కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్లాస్టిక్‌ను నియంత్రించడంలో భాగంగా గురువారం మల్యాల సీఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ పిలుపుమేరకు ప్లాస్టిక్ వాడకాలను నియంత్రించే దిశగా కొండమీద భక్తులు, అధికారులు, దుకాణదారులకు అవగాహన సదస్సు నిర్వహించి జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈవో టి.వెంకటేశ్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఎస్‌ఐ అశోక్, సుధాకర్‌రెడ్డి, నరేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ



హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

కోరుట్లరూరల్: మండలంలోని మాదాపూర్‌లో గురువారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య లబ్ధిదారులకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. సర్పంచ్‌ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఫ్యాక్స్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు మరిన్ని సేవలు అందిస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ సందీప్‌రావు

జగిత్యాలఅగ్రికల్చర్: సహకార సంఘం ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందిస్తామని కల్లెడ సింగిల్ విండో చైర్మన్ అన్నమనేని సందీప్‌రావు పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ సింగిల్ విండో సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే సంఘం ద్వారా రసాయన ఎరువులు, పంట రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో రైతులకు అవసరమైన ఆధునిక యంత్రాలతో పాటు నాణ్యమైన విత్తనాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 2023–24 వార్షిక నివేదికను ఆమోదించడంతో పాటు రూ.26 లక్షల దీర్ఘకాలిక రుణాలు, కోటి రూపాయల వరకు పంట రుణాలను రైతులకు అందించారు. సీఈవో శంకర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



కోరుట్ల: పెద్దవాగులో గణపతి నిమజ్జనం



జగిత్యాలటౌన్: జగిత్యాలలో ఏకదంతుని నిమజ్జనం



కోరుట్ల: తలపై గణనాథునితో యువతి



కోరుట్ల: శోభాయాత్రలో యువతులు, చిన్నారులు



ధర్మపురి: నిమజ్జనానికి బయలుదేరుతూ..

గణమైన వీడ్కోలు

జగిత్యాలటౌన్/పెగడపల్లి/మల్లాపూర్/జగిత్యాలరూరల్/ధర్మపురి/సారంగాపూర్/కోరుట్ల/కోరుట్ల టౌన్/కోరుట్లరూరల్/రాయికల్/గొల్లపల్లి: విశేష పూజలందుకున్న గణనాథుల నిమజ్జన వేడుకలు రెండో రోజు గురువారం వైభవంగా ముగిశాయి. యువత డప్పుచప్పుళ్లు, మహిళల కోలాటం, భజనపాటలు, చిన్నారుల సందడితో వినాయకులను ఉత్సాహంగా సాగనంపి చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. భారీ విగ్రహాలను క్రేన్‌ల సాయంతో రాయపట్నం గోదావరిలో, ధర్మపురిలో బల్లకట్టుపై గోదావరిలో నిమజ్జనం చేశారు. వేడుకలు ప్రశాంతంగా జరుపుకునేలా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు.



జగిత్యాలటౌన్: శోభాయాత్రలో విద్యార్థినులు



జగిత్యాలటౌన్: జగిత్యాలలో ఏకదంతుని ఊరేగింపు



కోరుట్లరూరల్: జోగిన్‌పెల్లిలో మహిళల పూజలు



సారంగాపూర్: అర్పపల్లిలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



జగిత్యాలరూరల్: మోరపల్లిలో..



కోరుట్లరూరల్: చిన్నమెట్‌పల్లిలో నిమజ్జనం



గొల్లపల్లి: పద్మశాలీల ఆధ్వర్యంలో ఊరేగింపు



ధర్మపురి: చిన్నారుల సందడి



మల్లాపూర్: శోభాయాత్రలో యువకులు, చిన్నారులు



రాయికల్: మనం యూత్ గణనాథుని శోభాయాత్ర



జగిత్యాలరూరల్: నిమజ్జనానికి సిద్ధమవుతూ..

మట్టి రోడ్లకు మహర్దశ

- తండాల రహదారులకు నిధులు మంజూరు
- మెరుగుపడనున్న రవాణా సౌకర్యం



తారు రోడ్డుగా మారనున్న పెగడపల్లి- ఏడుమోటలపల్లి తండా రహదారి

పెగడపల్లి: మారుమూల తండాలకు రవాణా సదుపాయాలు మెరుగు పడనున్నాయి. రోడ్లను బాగు చేయాలంటూ ప్రజాప్రతినిధులు, అధికారులను ఏటా కోరుతూ ఎదురు చూస్తుండగా, మంత్రి ఈశ్వర్ చొరవతో నియోజవర్గంలోని వివిధ మండలాల్లోని 8 రోడ్ల నిర్మాణాలకు గిరిజన అభివృద్ధిశాఖ నుంచి రూ.9.80 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. తండాలను అనుసంధానం చేస్తూ మట్టి రోడ్లను తారు రోడ్లుగా మార్చడంతో రవాణా వ్యవస్థ మెరుగు పడనుండగా, రాకపోకలు సాఫీగా సాగుతాయని ఆయా తండాల ప్రజలు సంబురపడుతున్నారు.

మంజూరు ఇలా..

పెగడపల్లి మండలం కీచులాటపల్లి నుంచి ధర్మారం మండలం నర్సింగాపూర్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.20 కోట్లు. ఏడుమోటలపల్లి తండా నుంచి పెగడపల్లి వరకు రూ.2.50 కోట్లు. ధర్మపురి మండలం దోనూర్ నుంచి బోదెన నక్కల చెరువు గూడెం వరకు బీటీ రోడ్డుకు రూ.2.25 కోట్లు. ధర్మపురి మండలం తీగల ధర్మారం నుంచి పెరుమాండ్ల గూడెం వరకు బీటీ రోడ్డుకు రూ.60 లక్షలు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపూర్ లంబాడీ తండాకు రూ. రూ.60 లక్షలు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామం నుంచి కొత్తూరు తండా వరకు రూ.60 లక్షలు. బంజేరుపల్లి నుంచి చిన్నతండా వరకు రూ.35 లక్షలు. నాయకంపల్లి గ్రామం నుంచి నాయకంపల్లి తండా వరకు రూ.35 లక్షలు. కొత్తపల్లి గ్రామం నుంచి నాయకం తండా వరకు రూ.35 లక్షల చొప్పున మంజూరయ్యాయి. ఎట్టకేలకు నిధులు మంజూరు చేయడంతో రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని, కాంట్రాక్టర్ సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తేనే ప్రయోజనం కలుగుతుందని ఆయా తండాల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రూపురేఖలు మారుతాయి



తండాలను అనుసంధానం చేస్తూ మట్టి రోడ్లను తారు రోడ్లుగా మార్చేందుకు నిధులు తీసుకురావడం జరిగింది. ఇప్పటికే ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పడిన తండాల్లో అభివృద్ధి పనులు జరుగుతుండగా రోడ్ల సౌకర్యంతో రవాణా సదుపాయాలు పెరుగుతాయి. తారు రోడ్ల నిర్మాణాలతో తండాల రూపురేఖలు మారుతాయి. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– కొప్పుల ఈశ్వర్, సంక్షేమశాఖ మంత్రి

చెవిలో పూలతో ఆశాల నిరసన



జగిత్యాల: మాట్లాడుతున్న డీఎస్పీ నాయకులు



కొండగట్టు: నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

జగిత్యాల/మల్యాల/కోరుట్లరూరల్/రాయికల్/మల్లాపూర్/పెగడపల్లి/కొండగట్టు: ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర వహిస్తున్నామని, చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం వెల్లదీయాల్సి వస్తోందని, ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. మల్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం నిరసన దీక్ష చేపట్టారు. జి.వనిత, ఆర్.సునీత, డి.సుమలత, జి.పద్మ, డి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రాయికల్‌లో చేపట్టిన సమ్మెలో వనిత, రమ, కవిత, సుజాత, నీలిమ, మల్లాపూర్‌లో లయ, శిరీష, సరిత, భూదేవి, ప్రేమలత, లావణ్య, స్వప్న, రమ, వసంత, లత, శాంత, మమత, రాజేశ్వరి, మనమ్మ, శారద, నవ్య తదితరులు పాల్గొన్నారు. ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులు మద్దతు తెలిపి మాట్లాడుతూ, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. నాయకులు గడ్డం హరీశ్, తిరుపతి, వంశీ, గంగరాజం, మహరాజ్ పాల్గొన్నారు. పెగడపల్లిలో ఆశా కార్యకర్తల సమ్మెకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. మండల అధ్యక్షుడు కొమురెల్లి, అనసూర్య, పల్లె మోహన్‌రెడ్డి, కిషోర్, రాజు, అంజన్న, అనిల్ పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి



రాయికల్: ర్యాలీ తీస్తున్న కార్మికులు

రాయికల్/కోరుట్ల రూరల్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం ర్యాలీ నిర్వహించారు. గుడ్డుకు అదనంగా బడ్జెట్, గ్యాస్ సబ్సిడీ, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్వామినాథన్ మృతి తీరని లోటు

మెట్‌పల్లిరూరల్: వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ మృతి రైతులకు తీరని లోటని బ్లాక్ కాంగ్రెస్ మెట్‌పల్లి అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రైతుల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి

కథలాపూర్: గీతకార్మిక సంఘంలో సభ్యత్వం ఉన్నవారికి అబ్కారీశాఖ అధికారులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అల్లకొండ లింగంగౌడ్ కోరారు. ఈత, తాటి చెట్ల పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి గాయాలపాలైన కార్మికులకు పరిహారం త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

లక్కీడీప్ విజేతల ఎంపిక

ధర్మపురి: ధర్మపురిలోని కాశెట్టివాడ భక్తమండలి ఆధ్వర్యంలో గురువారం లక్కీడీప్ కూపన్లను డ్రా తీసారు. మొదటి బహుమతి శీలం మేఘన 10 గ్రా. బంగారం, రెండో బహుమతి గుడిసె రమేశ్ 100 గ్రా. వెండి, మూడో బహుమతి బొంగురాల భూమన్న 50 గ్రా. వెండి గెలుచుకున్నారు. వెంగ్సయూత్ లక్కీడీప్‌లో వెల్గటూర్ మండలం కొత్తపేటకు చెందిన పోతు పద్మ అనిల్ ఎలక్ట్రికల్ బైక్ గెలుచుకున్నారు.

సమస్యలు పరిష్కరిస్తేనే సమ్మె విరమిస్తాం



పెగడపల్లి: అంగన్‌వాడీల వంటావార్పు

పెగడపల్లి/కోరుట్లరూరల్/రాయికల్: తమ డిమాండ్లు నెరవేర్చాలని పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం అంగన్‌వాడీ సిబ్బంది వంటావార్పుతో నిరసన తెలిపారు. సత్య, రమ, శారద, వనజాత తదితరులు పాల్గొన్నారు. రాయికల్‌లో చేపట్టిన సమ్మెలో లావణ్య, పద్మ, రమాదేవి, రాధ, రమ, ఉమాదేవి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

మల్లాపూర్: నియంత పాలనకు స్వస్తి పలికి తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయడమే బీజేపీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. వచ్చే నెల 3న నిజామాబాద్‌లో నిర్వహించే ప్రధాని మోదీ సభకు జిల్లాలోని 3 నియోజకవర్గాల నుంచి 25వేలమంది నాయకులు, కార్యకర్తలు తరలనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్, శివరాత్రి అంజమ్మ, సాయన్న పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఇబ్రహీంపట్నం/మల్లాపూర్: ఇబ్రహీపట్నంలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పర్యటించనున్నట్లు ఎంపీడీవో ప్రభు, ఎంపీపీ జాజల భీమేశ్వరి తెలిపారు. వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందిస్తారని పేర్కొన్నారు. అలాగే మల్లాపూర్ మండలం రాఘవపేట, చిట్టాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తారని ఎంపీపీ కాటిపెల్లి సరోజన, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

నేడు సారంగాపూర్ విండో సమావేశం

సారంగాపూర్: సారంగాపూర్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం శుక్రవారం సంఘ పరిధిలోని రేచపల్లిలో జరగనుందని సీఈవో ఇస్మాయిల్ తెలిపారు. విండో పరిధి 14 గ్రామాల్లోని సభ్యులు పాల్గొనాలని కోరారు.

అన్నిరంగాల్లో రాణించాలి

మల్లాపూర్: పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పద్మశాలీ యూత్ సభ్యులకు టీ షర్టు(జెర్సీ)లను పంపిణీ చేసి మాట్లాడారు.సిరిపురం రవీందర్, రుద్ర రాంప్రసాద్, అయ్యోరి దశరథం తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు విరిగిపడిన చెట్లు

కొండగట్టు: కొడిమ్యాల ఎంపీడీవో కార్యాలయ సమీపంలో అప్పారావుపేట వెళ్లే దారిలో గురువారం సాయంత్రం ఈదురు గాలులకు ఇరువైపులా భారీ చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగి రోడ్డు మీద పడటంతో వెంటనే సర్పంచ్ ఏలేటి మమత నర్సింహారెడ్డి మరమ్మత్తు చేయించారు.

అప్రమత్తంగా ఉండాలి

గొల్లపల్లి: మండలంలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేశ్ సూచించారు. ఇళ్లలో విలువైన వస్తువులు ఉంటే బయటకు వెళ్లేటప్పుడు తమతోపాటే తీసుకెళ్లాలని లేదా పక్కవారికి సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

వేతనాల పెంపుపై ఆర్పీల సంబరాలు



క్షీరాభిషేకం చేస్తున్న ఆర్పీలు

మెట్‌పల్లి: ప్రభుత్వం వేతనాలు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ మెప్మా రిసోర్స్ పర్సన్లు గురువారం పట్టణంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. బస్టాండ్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రూ.2వేలు వేతనం పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీదేవి, శోభారాణి, ప్రేమలత, సుజాత, శారద, లక్ష్మి, లహరి, రాధ, స్వప్న, సరిత, అమల తదితరులు పాల్గొన్నారు.